9 నుంచి డీ సెట్ ఉతీర్ణుల ధ్రువపత్రాల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 7: డీ సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, డీపీఎస్ మాధ్యమాల్లో ప్రవేశాలకు ఈనెల 9 నుంచి 13 వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రధానాచార్యుడు రాధాకిషన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ర్యాంక్ కార్డు, హాల్‌టికెట్, పదో తరగతి, ఇంటర్ మెమోలతో పాటు 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోనాఫైడ్, కులం, ఆదాయం, నివాసం, టీసీతో హాజరు కావాలని పేర్కొన్నారు. 9వ తేదీన క్రమసంఖ్య 1 నుంచి 500 వరకు, 10న 501 నుంచి 1000 వరకు, 11న 1001 నుంచి 1500 వరకు, 12న 1501 నుంచి 2000 వరకు, 13న 2001 నుంచి 2198 వరకు రావాలని తెలిపారు. వివరాలకు 99499 93717, 9397682345, 97017 67857 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సుతారిపల్లిలో వైద్య శిబిరం

రామాయంపేట, జూన్ 7: మండలంలోని సుతారిపల్లిలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డీ.ధర్మారం పీహెచ్‌సీ వైద్య బృందం వైద్యం చేశారు. గోరువెచ్చని నీటిని తాగాలని, కుళాయిల్లో నిల్వ ఉన్న నీటిపై జాగ్రత్తలు వహించాలన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పరిస్థితి విషమించి జర్నలిస్ట్ మృతి

విభీషన్‌రెడ్డి (ఫైల్)

నర్సాపూర్, జూన్7: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి జర్నలిస్ట్ మృతిచెందిన ఘటన నర్సాపూర్‌లో జరిగింది. ఈ నెల 3న సంగారెడ్డి నుంచి నర్సాపూర్‌కు బుల్లెట్‌పై విభీషన్‌రెడ్డి వస్తున్నాడు. నర్సాపూర్ సమీపంలోని ఎల్లమ్మ గుడి వద్ద వెనకాల నుంచి వస్తున్న టాటా ఆటో బైక్‌ను ఢీకొట్టింది. దీంతో విభీషన్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. నర్సాపూర్ ఏరియా దవాఖానకు, మెరుగైన చికిత్స కోసం సూరారంలోని మల్లారెడ్డి నారాయణ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

శివగౌడ్ (ఫైల్)

పెద్దశంకరంపేట, జూన్7: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉత్తులూరులో జరిగింది. ఎస్ఐ ప్రవీణ్‌గౌడ్ కథనం ప్రకారం.. టేక్మాల్ మండలం వెల్పుగొండకు చెందిన కోటగిరి శివగౌడ్ (49) పెద్దశంకరంపేట నుంచి తన గ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న థార్ బైక్‌ను ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంట నే సంగారెడ్డి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య,కుమార్తె, ఇద్దరు కుమారులున్నారన్నారు. మృతుడి కుమారుడు సాకేత్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి చితికి పిల్లాడి దహన సంస్కారాలు.

చేపలు పట్టడానికి వెళ్లి మత్స్యకారుడు మృతి

నర్సాపూర్, జూన్7: చేపలు పట్టడానికి వెళ్లి ఓ మత్స్యకారుడు మృతి చెందిన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మున్సిపాలిటీకి చెందిన దుద్దాల యాదగిరి(45) చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఎప్పటిలాగానే నర్సాపూర్ సమీపంలోని రాయారావు చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చెరువులో వల వేస్తుండగా అది అతడికి చుట్టుకొని నీటిలో పడిపోయాడు. నీటిలో మునిగి ఊపిరాడక యాదగిరి మరణించాడు. మృతుడికి భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All
WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All
★75 Km నాగపూర్ హైవేపై ఉన్న చిన్న మామిడి తోటలో అక్కడే ఉండి పని చేయుటకు పనిమనిషి కావలెను. Contact: 9848054586, 9000624586.
NT-00787
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రామాయంపేటలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీచర్లు



చిలిపిచెడ్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు



నర్సాపూర్: తుజాల్‌పూర్‌లో బడిబాట

చదువుల్లో అంతరాలు తగ్గిపోవాలి

- ప్రభుత్వ బడులు నిలబడాలి

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

రామాయంపేట/వెల్దుర్తి/చిలిపిచెడ్/నర్సాపూర్/చిన్నశంకరంపేట, జూన్ 7: చదువుల్లో అంతరాలు పోయి ప్రభుత్వ బడులు నిలబడేలా కృషి చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రజాస్పందన ప్రచార జాత రామాయంపేటకు చేరుకుంది. బడిబయట పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించేలా తల్లిదండ్రులు సహకరించాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో చిన్నారులతో కరపత్రాలు ఆవిష్కరించారు. వెల్దుర్తిలోని బోదులగూడెంలో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బడీడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సాంబయ్య మాట్లాడారు. చిలిపిచెడ్ మండలంలోని అన్ని ప్రాథమిక, జడ్పీ పాఠశాలల్లో బడిబాటను ఎంఈవో విఠల్ ప్రారంభించారు. నర్సాపూర్ మండలంలోని తుజాల్‌పూర్‌లో బడిబాటలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని చిన్నశంకరంపేట ఎంఈవో పుష్పవేణి తెలిపారు. మండలంలోని మిర్జాపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పిల్లలను పని వద్దకు తీసుకెళ్లకుండా పాఠశాలు, అంగన్‌వాడీలకు పంపించాలన్నారు. సర్కారు బడిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని తెలిపారు.

వెల్దుర్తిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

రామాయంపేట: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



చిన్నశంకరంపేట: బడిబాటలో ఎంఈవో పుష్పవేణి

సొంత వైద్యంతో చిన్నారి మృతి

– మరో నలుగురు అస్వస్థత

అల్లాదుర్గం, జూన్ 7: తల్లిదండ్రుల సొంత వైద్యంతో ఓ చిన్నారి మృతి చెందింది. మరో నలుగురు దవాఖాన పాలయ్యారు. ఈ ఘటన అల్లాదుర్గంలో శనివారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బుడగ జంగం కాలనీకి చెందిన కడమంచి సాయమ్మ, సిద్దయ్య దంపతులకు నలుగురు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారు. వీరు నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. దీంతో తల్లిదండ్రులు స్థానిక పీహెచ్‌సీలో పరీక్షలు చేయించారు. ఈనెల 1న కుటుంబ సభ్యులతో కలసి మనూర్ మండలం బోరంచలోని ఆలయానికి వెళ్లి తిరిగి 2న అల్లాదుర్గం వచ్చారు. మరుసటి రోజు ప్రియ, ఐశ్వర్యకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. మరో ఇద్దరు చిన్నారులు దగ్గు, జలుబుకు గురయ్యారు. శుక్రవారం రాత్రి చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు దవాఖానకు తరలించకుండా నెల రోజుల క్రితం తెచ్చిన మందులను తాగించారు. శనివారం వారికి పరీక్షించగా ప్రియ(5) మృతి చెందింది. మిగతా వారు అపస్మారక స్థితిలో ఉన్నారు. దీంతో వారు హుటాహుటిన జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రేణుకా, గణేశ్ కోలుకుంటున్నారు. శ్రీను, ఐశ్వర్య చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు.

పొడ్చాన్‌పల్లిలో నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, జూన్ 7: ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పొడ్చన్‌పల్లిలో శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం వివరాలు.. గ్రామానికి చెందిన చిన్నమోల బాల్‌రాజు(29) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చేపలు పట్టేందుకు శనివారం గ్రామంలో ఉన్న గడం చెరువు వద్దకు వెళ్లి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగి పోయాడు. స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా దవాఖానకు తరలించారు. తండ్రి మొగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని బాలిక మృతి

సిందే అర్చన మృతదేహం

నర్సాపూర్,జూన్7: కారు ఢీకొని బాలిక మృతి చెందిన ఘటన నర్సాపూర్‌లోని తూప్రాన్ మార్గంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నర్సాపూర్‌కు చెందిన అర్జున్, లలితల కూతురు తూప్రాన్ ప్రధాన రహదారి పక్కన నడుస్తున్న క్రమంలో తూప్రాన్ వైపు నుంచి వస్తున్న కారు బాలకను ఢీకొట్టింది. దీంతో సిందే అర్చన(9) అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. అర్చనకు ఒక అక్కతో పాటు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట, జూన్7: గజగట్లపల్లికి చెందిన పసుల వెంకట్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి రూ.5వేల చొప్పున బాధిత కుటుంబానికి పంపించారు. మధు, రాఘవులు, శేఖర్, ప్రవీణ్, రవీందర్, యాదగిరి, సురేశ్‌గౌడ్, రాజు అందజేశారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జూన్ 7: ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శనివారం మడూర్‌లో ఉపాధి పనులను పరిశీలించారు. మత్స్యకార సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందడానికి చేపల కుంటలు నిర్మాణాలు చేపడతుతున్నామన్నా రు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులు చేసుకోవాలన్నారు. పథకంలో పని చేస్తూ భూమిలేని నిరుపేద కూలీకి ఆత్మీయ భరోసాపథకం అందుతుందన్నారు. కూలీలకు పని ప్రదేశాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. అనంతరం పట్టణంలోని పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వైద్యశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఉన్నత అధికారులు ఉద్యోగుల సమయపాలన, రోగులకు వైద్యం అందిస్తున్న తీరును పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ఎంపీడీవో దామోదర్, ఏపీవో రాజ్‌కుమార్, డాక్టర్ సాయిసింధు ఉన్నారు.

భూతగాదతో రైతు ఆత్మహత్య

స్వామి(ఫైల్)

చేగుంట, జూన్7: భూ తగాదతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పులిమామిడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్ము స్వామి (34) గ్రామంలో ఎకరా 20 గుంటల భూమి విషయమై అదే గ్రామానికి చెందిన ఎమ్మాజి బాలమణితో భూ తాగాదా ఉంది. ఆ విషయమైన మనస్తాపం చెంది శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి కొమ్ము నరసమ్మ ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య రేణుక, కుమారులు ప్రదీప్, కార్తిక్ ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారం

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, జూన్7: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. మండలంలోని మూసాపేటకు చెందిన బోయిని దుర్గయ్యకు దవాఖాన ఖర్చుల నిమిత్తం రూ.18,500, మాడ్చెట్‌పల్లికి చెందిన శైలజకు రూ.39 వేలు, కిష్టమ్మకు రూ.16500 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేశ్, నాయకులు సురేశ్‌గౌడ్, బూత్కూరి సుభాష్, సార అశోక్, ప్రశాంత్, పోశెట్టి తదితరులున్నారు.

సారవంతమైన మట్టితో పంటలకు మేలు

మట్టి పంపిణీని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు

చేగుంట, జూన్7: సారవంతమైన చెరువు మట్టి పంటలకు మేలు చేస్తుందని, మక్కరాజిపేట మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపీటీసీ బండి కవితా విశ్వేశ్వర్ పేర్కొన్నారు. చేగుంట మండలంలోని మక్కరాజిపేట కాముని చెరువు నుంచి రైతులకు ఉపయోగపడే మట్టిని సెగల్ ఫౌండేషన్, కోకోకోలా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు .రసాయనిక ఎరువులు వాడడంతో భూమికి నష్టం జరుగుతుందన్నారు. చెరువు మట్టి వేయడంతో పంట పొలాల్లో భూసారం పెరిగి దిగుబడి పెరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సెగల్ ఫౌండేషన్ అధికారి మల్లికార్జున్, ఆదిలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు రామలక్ష్మి, స్వామి పాల్గొన్నారు.

అధిక దిగుబడులపై రైతులకు అవగాహన

గోమారంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

శివ్వంపేట, జూన్7: మండలంలోని గోమారంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పంటలపై అధిక దిగుబడులు వచ్చేలా రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, నేల ఆరోగ్యం, మట్టి నమునా సేకరణతో కలిగే లాభాలు వివరించారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం, రైతులకు ఎఫ్‌పీవో స్థాపనతో కలిగే లాభాలు, పరిలో వాడే వివిధ యంత్రాలు, డ్రోన్ల ఉపయోగం, విత్తనాలు కొనే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శాస్త్రవేత్తలు శరవణన్, డాక్టర్ పాపారావు, లావణ్య, మార్కెట్ కమిటీ మా జీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, బుచ్చిరెడ్డి, హనుమంతురెడ్డి, సురేశ్‌గౌడ్, మురళీ పాల్గొన్నారు.

ఫలించిన చర్చలు.. విధుల్లో కార్మికులు

మున్సిపల్ కార్మికులతో చర్చలు జరుపుతున్న కమిషనర్

రామాయంపేట, జూన్ 7: పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వక పోవడంతో రెండు రోజులుగా పనులు ఆపేశారు. దీంతో మున్సిపల్ పరిధిలో చెత్తాచెదారం నిండి కంపులేసింది. దీంతో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ కార్మికులను చర్చలకు పిలిచి సానుకూలంగా స్పందించారు. పారిశుధ్య కార్మికుల జీతాలను వారం రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించి, పనుల్లో చేరారు. చర్చల్లో మేనేజర్ శ్రీనివాస్, సుప్రభాతరావు, రమేశ్‌రెడ్డి, అల్లాడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు అండ

చిలిపిచెడ్,జూన్ 7: సీఎంఆర్ఎఫ్ పెదలకు అండగా ఉంటుందని మాజీ వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి అన్నారు. సోమక్కపేటకు చెందిన బత్తుల ఎల్లమ్మకు రూ.45వేలు, ఏర్పుల శ్యామలకు రూ.60వేలు, బాలాగౌడ్ రజినికి రూ.20వేల చెక్కులను అందజేశారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

రామాయంపేట, జూన్7: మండలంలోని కోనాపూర్ పెద్ద తండాకు చెందిన గిరిజన మహిళలు వర్షాలు సమృద్ధిగా కురవాలని సేవాలాల్ మహరాజ్, జగదాంబమాతకు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం బోనాలతో ఆలయానికి చేరుకుని పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు
- వేడుకల్లో పాల్గొన్న పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు
- భారీగా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

త్యాగానికి ప్రతీకైన బక్రీద్ (ఈద్–ఉల్–జుహా)ను శనివారం జిల్లాలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం 9 గంటలకు వందలాది మంది ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కొంతమంది ముస్లింలు పేదలకు ఆర్థిక సాయం అందజేశారు. తమ పెద్దల సమాధుల వద్ద పూలతో నివాళులర్పించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మెదక్‌లోని ఈద్గా, మసీదుల వద్ద ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. బీదవారికి దానధర్మాలు చేయాలని ముస్లిం మత పెద్దలు తెలిపారు. చెడుకు దూరంగా ఉండి మంచి సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలన్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అన్నారు.

పెద్దశంకరంపేటలో ప్రార్థనలు చేస్తున్న మైనార్టీలు

చిన్నారుల అలయ్‌బలయ్

మెదక్ మున్సిపాలిటీ: ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

చిన్నశంకరంపేట ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మెదక్ మున్సిపాలిటీ: వేడుకల్లో ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట: ఈద్గా వద్ద ముస్లింలకు ఖవాలీ వినిపిస్తున్న మతపెద్ద

మెదక్ ఈద్గా వద్ద పర్యవేక్షిస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు



చేగుంట: పోతాన్‌పల్లిలో వేడుకల్లో మాజీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అలీ

వెల్దుర్తిలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నిజాంపేట మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

చిలిపిచెడ్: బండపోతుగల్‌లో ముస్లింల ప్రార్థనలు



శివ్వంపేటలో బక్రీద్ వేడుకల్లో హిందూ ముస్లింలు